విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



డాక్టర్ ఆవుల వినీత్ కు రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం

విశాలాంధ్ర - కావలి : డాక్టర్ వైయస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ నెల్లూరు జిల్లా కావలి వైద్యుడు డాక్టర్ ఆవుల వినీత్ కు రాష్ట్ర స్థాయి అవార్డును ప్రదానం చేశారు. ఈ-సంచార వైద్య సేవలు ప్రారంభించి 19వ తేదీ నాటికి ఏడాది కాగా సేవలు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం నెరవేర్చే క్రమంలో భాగంగా సేవలు అందించిన విధానం, వైద్య విధానం, తీరు, సామర్ధ్యంను సంస్థ ఈయంఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సిఓఓ రామ కృష్ణ వర్మ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేసి వైద్య వృత్తి లో చూపిన ప్రత్యేక శ్రద్ధ, చేసిన వైద్య వివరాలు పరిశీలించి ఈ ఎంపిక చేశారు. ఎంపికైన వారికి విజయవాడ లోని యన్ టిఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో అవార్డుకు ఎంపికైన వైద్యులు, సిబ్బందికి అవార్డుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆఫ్ యానిమల్ హస్బెండరి డాక్టర్ అమరేంద్ర కుమార్, ఈయంఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సిఓఓ రామ కృష్ణ వర్మ, యన్ టిఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ గన్నవరం అసోసియేట్ డీన్ డాక్టర్ బి.శ్రీదేవి ల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ ఆవుల వినీత్ మాట్లాడుతూ ఈయంఆర్ ఐ సంస్థ యాజమాన్యం, పశు వైద్య అధికారులు, సిబ్బంది కావలి ప్రాంతం లోని పశుపోషకులు, నా సహచర సిబ్బంది, అందరి సమిష్టి కృషి ఫలితంగా ఈ అవార్డు తనకు దక్కిందని, ముస్ముందు ఇంకా అందరి సలహాలు, సూచనలు పాటించి మరింత రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందిస్తానని తెలిపారు. అలాగే ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచేలా చేసిందన్నారు. తనకు సహకరించిన వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. తనకు సహకరించిన కావలి డిప్యూటీ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏడి మంగేశ్వర్ రావు, సిబ్బంది కి ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు పింఛను ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే..

- గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాం - పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- గడప గడప మన ప్రభుత్వంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు: కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు పెన్షన్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దేనని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మనుబోలు మండలం అక్కపేట గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులకు రూ.10 వేలు పెన్షన్ ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. బండేపల్లి కాల్వ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. చంద్రబాబు నాయుడు కరువు కవల పిల్లలు అని విమర్శించారు .వ్యవసాయ శాఖ మంత్రిగా రైతు భరోసా కేంద్రాన్ని గ్రామంలో ప్రారంభించామన్నారు. కిరణ్ లాంటి వ్యక్తి గ్రామ నాయకులుగా ఉంటే గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని ప్రశంసలు కురిపించారు. అక్కంపేటలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. అనంతరం అక్కంపేట మాజీ సర్పంచ్ యువ నేత నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మంత్రిని గజమాలతో సత్కరించారు. మనుబోలు మండలంలో గడపగడపకు ప్రభుత్వం పూర్తి కానున్న నేపథ్యంలో కిరణ్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమంను తీసుకొని విజయవంతం చేసేందుకు కనీవిని ఎరుగని రీతిలో అక్కంపేట అదిరిపోయేలా ఏర్పాట్లను చేశారు. అడుగడుగునా ఫ్లెక్సీలు, జెండాలతో బాణాసంచా మేళ తాళాలతో పూలవర్షంతో గ్రామ ప్రజలు మంత్రికు ఘన స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లిన మంత్రికి మహిళలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. మంగళ హారతులు శాలువా సత్కారాలతో ముంచెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు ప్రభుత్వంలో ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అడిగి తెలుసుకుని అధి కా రులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలి పారు. జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులతో సంబంధం లేకుండా ప్రజలకు క్లబ్ చేకూరుతుందని తెలిపారు. గడపగడపకు ప్రభు త్వం కార్యక్రమం ముగి శాక ఈ కార్యక్రమంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటీ నెరవేరడం బాధ్యతగా తీసు కుంటామన్నారు. చంద్రబాబు నాయు డు హయంలో అమ్మ ఒడిగాని రైతు భరోసా గాని జగనన్న తోడుగాని ఆసరా గాని ఇళ్ల స్థలాలు గాని ఇచ్చారా? అంటూ ప్రశ్నిం చారు. ఏ గ్రామంలో వెళ్లిన సిమెంట్ రోడ్లు డ్రెయిన్లు నిర్మా ణాలతో కళకళ లాడుతు న్నాయన్నారు. ఒక్క అక్కంపేట గ్రామంలోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు గత ప్రభుత్వం లో ప్రజలకు జరిగిన లబ్ధిని జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వంలో జరుగుతున్న లబ్ధిని ప్రజలు భేరీజు వేసుకొని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 2024లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం రాబోతుందని జోస్యం చెప్పారు. అంతకుముందు వైయస్సార్ హెల్త్ క్లినిక్ ను మంత్రి కాకాని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. నాడు నేడు రెండో విడత పాఠశాల పనులను పరిశీలించి పదవ తరగతిలో ఉత్తీర్ణులై ప్రధాన స్థానంలో నిలిచిన విద్యా ర్థులకు ప్రోత్సాహ కాలను అందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వజ్రమ్మ, సర్పంచ్ జాంబ వతమ్మ ,భాస్కర్ గౌడ్ ,కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, సాయి మోహన్‌రెడ్డి, వెంకట సుబ్బ యాదవ్, అడపాల శివ కుమార్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేపల్లి సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజ రమేష్, అధి కారులు, తహశీల్దారు లక్ష్మీనారాయణ , ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ శేషాద్రి వాసు డిఈ చంద్రశేఖర్, ఏఈలు కార్తీక్, రవికుమార్, హౌసింగ్ ఏఈ రవికుమార్, సర్పంచి వేణు గోపాల్, చందు లూరు శ్రీనివాసులు, నాగూర్‌భాష, కరిముల్లా, పెంచలయ్య, ఏపీఎం వనజాక్షి ,ఏపీఓ రాజమ్మ, సీఐ సంగమేశ్వర రావు, ఎస్సై ముత్యాలరావు, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెంచలకోన ఆలయ శాశ్వత అన్నదానానికి విరాళాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుశిల లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలోని శాశ్వత అన్నదానంకు నెల్లూరు జిల్లా అల్లిపురానికి చెందిన అమ్మిన బోయిన కావ్య,రామిరెడ్డి రఘురామిరెడ్డి, స్వామి వారి నితాన్నదాన పథకానికి రాజ పోషకులుగా 1లక్ష రూపాయలు విరాళం గా ఆలయ ప్రధానార్చకులు సీతారామయ్య స్వామి ద్వారా ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కోపూరు జనార్ధన్ రెడ్డి కి అందించారు.

మాలకొండను దర్శించుకున్న ఎమ్మెల్యే, డీఆర్ఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంను స్థానిక శాసన సభ్యు లు మానుగుంట మహీధర్‌రెడ్డి, నెల్లూరు డీఆర్ఓ నారాయణమ్మ శనివారం దర్శించు కు న్నారు. దర్శించు కొని పూజలు చేశారు. అనం తరం ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి క్యూలైన్లను పరిశీలించారు. క్యూలైన్ లో ఉన్న భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అనంతరం దేవస్థానం పరిసరాలను కేశకండన శాల, అన్నదానం కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు రుచికరమైన భోజనం వడ్డించాలని, కూరలు రుచికరంగా ఉండాలని, కూరగాయలు నాణ్యంగా ఉండాలని, క్యారెట్, బీట్రూట్ తదితర కూరలు భక్తులకు వడ్డించాలని, నాణ్యతలో రాజీపడవద్దని అధికారులకు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలన్నారు. సాయంత్రం 4.30 నుండి 5.30 వరకు అల్పాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నారాయణమ్మ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు, తహశీల్దార్ సుందరమ్మ, యస్ఐ బి.బి.మహేంద్ర నాయక్, ఆర్ ఐ.నర్సయ్య, దేవస్థానం సిబ్బంది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఇరుపని నారాయణ, నాయకులు అనుమోలు వెంకటేశ్వర్లు, వీరాస్వామి, వసంతరావు, దాచర్ల రాఘవ,కొల్లూరి నర్సయ్య పాల్గొన్నారు.

కన్నుల పండువగా పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు మండలం లోని పెనుశిల లక్ష్మినర సింహ స్వామి బ్రహ్మోత్సవాలు తరువాత రెండవ శనివారం భక్తులతో కిట కిటలాడింది. స్వా మి కళ్యాణ మహోత్సవం పండి తులు నాగరాజు స్వామి వేద మంత్రాలతో అంగరంగవైభవంగా స్వామి వారి నిత్య కళ్యాణం మండపం లో నిర్వ హించారు. శనివారం ఉద యం 5గంటలకు స్వామి వారికి ప్రధాన అర్చకులు సీతా రామయ్యస్వామి, పెంచల పెం చల య్య స్వామి, ఆర్చకులు శశిస్వా మి,త్రినాథ్ స్వామి,నాగ రాజు స్వామి, వినోద్ స్వామి, మల్లికార్జున స్వామి, మధుస్వా మి, సాయి స్వామి,వర్దన్ స్వా మి తదితర ఆర్చకుల, పండి తుల వెద మంత్రల నడుమ స్వామి వారికి అ భిషేకాలు, ప్రత్యేక పూజలలో స్వామివారి ని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఉదయం 10 గంటల కు స్వామి వారి నిత్య కళ్యాణ మండపం లో మేళతాళాల మధ్య పండితుల వేద మంత్రాల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని నయనానంద కరంగా భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం దీపాలం కరణ సేవ, స్వామికి తిరుచ్చి ఉత్సవం అంగరంగ వైభవంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి జనార్ధనరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిం చారు. వచ్చిన భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించారు.

జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: యంగ్ టైగర్ ఎన్టీఆర్ తారక్ సేవా సమితి కువైట్ వారి సౌజన్యం తో స్థానిక నెల్లూరు జిల్లా పెన్నా నది ఒడ్డున నివసిస్తున్న పేద పిల్లలకు బిస్కట్లు, మిఠాయిలు, అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పి. రాజశేఖర్ నాయుడు, వై. సాంబశివా రెడ్డి, తారక్ సేవా సమితి కువైట్ సభ్యులు సహకరించారు.

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని తుఫాన్ నగర్ కు చెందిన నిరు పేద ఒంటరి మహిళ ఆయేషా గత రెండు నెలలుగా అనారోగ్యం బాధపడుతూ రెండు రోజుల క్రితం నెల్లూరు లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు అప్పుచేసి ఆపరేషన్ చేయించు కున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఆదుకోవాలనే ఉద్దేశంతో శనివారం సంయుక్త సేవా సంస్థ ద్వారా సంస్థ సభ్యుల సహకారంతో రూ.13 వేల నగదు, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యాన్ని ఆయేషా ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యుడు గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ ఆయేషా గతంలో సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో 100 మందికి పైగా కుట్టు శిక్షణ నేర్పించిన ట్రైనర్ అని తెలిపారు. ఇప్పుడు ఆయేషా అనారోగ్యం కారణంగా అప్పుచేసి ఆపరేషన్ చేయించుకున్నారని తెలిసిన వెంటనే సంస్థ అధ్యక్షుడు సురేంద్ర సభ్యులకు తెలియజేసి ఆమెను ఆదుకోవాలని కోరారని తెలిపారు. వెంటనే స్పందించిన సంస్థ సభ్యులు రూ.13 వేల రూపాయలు నగదు, బియ్యం నిత్యావసర వస్తువులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సహాయం అందజేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సురేంద్ర మాట్లాడుతూ ఆయేషా గురించి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన డాక్టర్ డి.కిశోర్, యమ్.అజిత్ బాబు, గంధం ప్రసన్నాంజనేయులు, కె.శ్రీనివాసరావు, శాంతి వర్ధన్, పొన్నూరు చెంచయ్య, ఓ.శ్రీనివాసులు, వేమూరు సురేష్ బాబు, యమ్ వియన్ ప్రసాద్ రావు, ఒక గుప్త దాతలకు ధన్య వాదాలు తెలిపారు. ఆయేషా మాట్లాడుతూ తన సమస్యను సంయుక్త సేవా సంస్థకు తెలియజేసిన వెంటనే స్పందించి సహా యం అందజేసిన సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపు కుంటు న్నానన్నారు. ఈ కార్యక్రమంలో యమ్ వి యన్ ప్రసాద్ రావు, దేవరకొండ విజయ్ కుమార్ పాల్గొని అందజేశారు.

ఇంటరు ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామంలోని ఆదర్శ పాఠశాల , జూనియర్ కళాశాలలో(2023-2024)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశా నికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి. శ్రీవెంకటేశ్వర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ,సీఈసీ గ్రూపు లలో చేరేందుకు ఈ నెల22వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ లోపు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికే ఈ అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఓసీ బీసీ విద్యార్థినివిద్యార్థులకు 200 రూపాయలు దరఖాస్తు ఫీజు అని ఎస్సీ ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులకు 150 రూపాయలు దరఖాస్తు ఫీజు అని, ఈ ఫీజు ఈ సేవా ద్వారా గాని, ఏపీ ఆన్ లైన్ ద్వారా చెల్లించి ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ లోదరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫొటో, పదవతరగతి మార్కుల జెరాక్స్ కాపీలను పాఠశాలలోని ప్రిన్సిపాల్ కి అందించాలన్నారు. ఇతర వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ ని సంప్ర దించాలని ఆయన సూచించారు.

నవ వధువును ఆశీర్వదించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగదర్తి గ్రామం హరిజన పాలెం కు చెందిన జే ప్రభాకర్ కుమార్తె వివాహం సందర్భంగా జరుగు నలుగు కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం పాల్గొని నవ వధువును ఆశీర్వదించారు. పేరు పేరున పిలుస్తూ పలువురిని పలకరిస్తూ ఆయన సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ 31వ వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్, దగదర్తి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణరావు, డేనియల్, కే పెంచలయ్య, ఎం పెంచలయ్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పొలంలోకి అడుగు పెట్టనివ్వడం లేదు బాధిత మహిళ ఆవేదన

విశాలాంధ్ర - కావలి: గత కొంత కాలంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న దగదర్తి మండలం చెన్నూరు పంచాయితీ పరిధిలోని తిమ్మారెడ్డి పాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ యాకసిరి సుచిత్ర ను గ్రామంలోని కొంతమంది పొలంలోకి అడుగు పెట్టనివ్వడం లేదని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె మాట్లాడుతూ భర్త లేని తాను ఇద్దరు బిడ్డలను పోషించడానికి సాగు చేసుకుంటున్న భూమిపై కన్నేసిన కొంతమంది భూమిని ఖాళీ చేయమని బెదిరిస్తున్నారంటూ, అంతేకాకుండా భూమిలో వేసుకున్న మొక్కలను రాత్రికి రాత్రే పీకేసారని ఆవేదన వ్యక్తం చేసింది. సాగు సుకుంటున్న భూమికి హక్కులు కల్పించాలని వేడుకుంది. ఉన్నతాధికారులు స్పందించి గిరిజన మహిళ ఐన నాకు న్యాయం చేయాలని బాధిత మహిళ కోరింది. ఈ కార్యక్రమంలో వనం సుధాకర్, గుంతగాని గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో శీతల పానీయాలు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర- చిట్రగుంట: బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీబిలకూటక్షేత్ర ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కావలి శాసన సభ్యులు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి సూచనల మేరకు శనివారం నుండి భక్తుల సౌకర్యార్థం శీతలపానీయాలు మజ్జిగ ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయపాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ముఖ్య కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ప్రతిరోజు స్వామికి నిర్వహించే నిత్య కైంకర్యాలతోపాటు శనివారం జరిగే ప్రత్యేక పూజల్లో పాలు పంచుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో తరలి వస్తుండడంతో వేసవి తీవ్రత కారణంగా శనివారం ఏర్పాటుచేసే అన్నప్రసా దాలతో పాటు ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు ఈపూరు సత్యనారాయణచార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఓబుల్ రెడ్డి, అరవ తులసిరాం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

సేవ రత్న అవార్డును వరించిన ప్రవళిక

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఏ.వి.ఎస్.కళ్యాణమండపం నందు శుక్రవారం ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన 150 మందికి ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా శుక్రవారం రాని వారికి శనివారం అందజేశారు. ఆనంద్ హాస్పిటల్ లో నర్సుగా సేవలు అందిస్తున్న ప్రవళిక కు ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. నర్సు ప్రవళిక మాట్లాడుతూ తాను పనిచేస్తున్న హాస్పిటల్ డాక్టర్ ఆనంద్, డాక్టర్ మాధవీలత, ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు చేతులమీదుగా అవార్డు తీసుకోవటం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. కరోనా సమయంలో రోగులకు విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డుతో సన్మానించడం జరిగిందని సంస్థ చైర్మన్ దామ మధుసూదన్ రావు తెలిపారు.

మాలకొండని దర్శించుకున్న మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పవిత్ర పుణ్యక్షేత్రం మాలకొండ లోని శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన హోమం గావించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ 31వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మంచాల ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ 40వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కేకును కత్తిరించి సంబరాలు జరిపారు. భారీ కేక్ ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. సుబ్బానాయుడు తో కలిసి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులందరూ జూనియర్ ఎన్టీఆర్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పార్టీ ముఖ్య నాయకులు అరగల రాములు, మంచాల ప్రసాద్, ఉప్పాల మాలకొండయ్య, నారాయణ, అహ్మద్, రఫీ, దినేష్, తిరుపతి స్వామి, మస్తాన్, పెనుబాపల వెంకటేశ్వర్లు, నాసిన ప్రసాద్, కళ్యాణ్, సింహాద్రి మాలకొండయ్య, మహేష్, రమణయ్య, అజయ్, చక్రపాణి, కొమరం ప్రసాదు, మధు, పవన్, చందు, మోర్ల శ్రీనివాసులు, పవన్, తాతా నారాయణ, ఇళ్ళ, ఉప్పాల మురళి, దేవి కుమారు, శెట్టి, నాగరాజు, వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో యువత, నందమూరి వంశాభిమానులు పాల్గొన్నారు.

బీద మస్తాన్‌రావుకు మండల ప్రజలు ధన్యవాదాలు

విశాలాంధ్ర -బిట్రగుంట: బిఎమ్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావుకు బోగోలు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. గతంలో మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న తరుణంలో బోగోలు విశ్వనాథరావుపేట లకు చేరువగా తన తల్లి పేరు మీద మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో రెండు మేజర్ పంచాయతీల తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దహర్తిని తీర్చుకునేవారు . అయితే కొన్ని సాంకేతిక కారణాల కారణంగా ఇటీవల ప్లాంట్ మూత పడడంతో స్థానిక ప్రజా సంఘాల నాయకులతో పాటు గ్రామ ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా విషయాన్ని మస్తాన్ రావుకు చేరవేశారు. తక్షణం స్పందించిన ఆయన కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం ద్వారా కొత్త మోటారును ఏర్పాటు చేయడంతో శనివారం నుండి ప్లాంటును పునరుద్ధరించారు. దీంతో మండల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఆయన స్పందించిన తీరుకు హర్షం వ్యక్తం చేశారు.

వేడుకగా బ్రహ్మోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర- నెల్లూరు: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసి అన్న మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారు వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాలలో భాగంగా శనివారం పలు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ వీధులు భక్తులతో కిక్కిరిశాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు ముగింపు కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు శ్రీవార్లను దర్శించి తీర్థ ప్రసాదములు సేకరించారు.

అలిగిన అమ్మవారు: బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం ఉదయం అలకల తోపు కార్యక్రమం వైభవంగా జరిగింది. అలిగిన అమ్మవారు మిట్టీ నుంచి (ఆలయం) నుండి రథ మండపానికి వచ్చారు. బంధుమిత్ర సపరి వారంతో వెళ్లిన స్వామివారు అమ్మవారిని బుజ్జగించి తిరిగి ఆలయానికి తీసుకొచ్చే అలకల తోపు కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జొన్నవాడ గ్రామానికి చెందిన శ్రీశైలం కృష్ణమూర్తి హైమావతి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

శాస్త్రవేత్తంగా ధ్వజ అవరోహణ: ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వాన సూచికంగా ఎగురవేసిన ధ్వజపటాన్ని ధ్వజ అవరోహణలో భాగంగా కిందకి దింపారు. అలకల తోపు కార్యక్రమంలో భాగంగా తిరిగి వచ్చిన స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ధ్వజ స్తంభాల వద్ద ఉంచి ధ్వజ పటాలను అవరోహణం చేశారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ధ్వజస్తంభ ప్రసాదమైన కోడి కోడి ముద్ద అందజేశారు. నెల్లూరుకు చెందిన కొండ మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులుగా వ్యవహరించారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవారు రాత్రి అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూలు గజవాలాలతో అశ్వహనాన్ని అలంకరించి శ్రీవారిని కొలువు తీర్చారు మంగళ వాయిద్యాలు పండితుల వేద మంత్రోచ్చారణ ల నడుమ అజవాహనం గ్రామోత్సవం జరిగింది భక్తులు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జొన్నవాడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు చిక్కుడు వెంకటకృష్ణ ఆనందబాబు కుమారుడు వెంకట కామేశ్వర ప్రసాద్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. వేడుకగా వేకాంత సేవ:- వేడుకగా ఏకాంత సేవ పది రోజులపాటు వివిధ వాహన సేవలో అలసి సొలసిన స్వామి అమ్మవారు ఏకాంత సేవతో సేద తీరారు . ఈ కార్యక్రమాన్ని అర్చకులు కోలాహాలంగా నిర్వహించారు శ్రీవారిని ప్రత్యేక పూలతో పల్లకిపై కొలువుదిర్చి వివాహానంతరం సంగ్యాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేరంటాలు స్వామి అమ్మవారు పక్షం వహించి అల్లరి పాటలతో ఆట పట్టించారు పూల పాన్పులో కొలువుదీరిన శ్రీవారిని భక్తులు తిలకించి పరవశించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ భక్తులను ఎంతో ఆకట్టుకుంది ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి వింజమూరుకు చెందిన దర్శి సుబ్బారావు ఉభయ కర్తగా ఉభయ కర్తగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మ ణ్యం నాయుడు ఆలయ ఈవో డబ్బుగా వెంకటేశ్వర్లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. బుచ్చిరెడ్డిపాలెం ఎస్సై వీర ప్రతాప్ బందోబస్తు నిర్వహించారు ముగింపు ఉత్సవాలలో ధర్మకర్త సభ్యులు తిరువాయి పార్టీ నందకుమార్, తిరుమల సుప్రజ బట్టేపాటి విజయమ్మ, గుమ్మ రఘురామయ్య, విమల కామేశ్వరి, కాకుల పద్మ శివకుమార్, శ్రీశైలం శశి శేఖర్ శర్మ, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేసిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామ టిడిపినాయకులు ఉప్పాల మాలకొండయ్య, నారాయణ, అహ్మద్, రఫీ, దినేష్, తిరుపతి స్వామి ఆధ్వర్యం లో శనివారం ఆముదాలదిన్నె సెంటర్ లో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విచ్చేసి ప్రారం భోత్సవం చేశారు. ఈ సందర్భంగా సుబ్బా నాయుడు చేతులమీదుగా వచ్చిన వారం దరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ ఈ మండు టెండలో దారిన పోయే బాటసారులకు మంచినీరు అందించడం లక్ష్యంగా చేసుకొని ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. మా తెలుగు తమ్ముళ్లు ఏ పని చేసినా ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఉపయోగపడే విధంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పార్టీ ముఖ్య నాయకులు అరగల రాములు, మంచాల ప్రసాద్, మస్తాన్, పెనుబాపల వెంకటేశ్వర్లు, నాసిన ప్రసాద్, కళ్యాణ్, సింహాద్రి మాలకొండయ్య, మహేష్, రమణయ్య, అజయ్, చక్రపాణి, కొమరం ప్రసాదు, మధు, మోర్ల శ్రీనివాసులు, పవన్, తాతా నారాయణ, ఇళ్ళ, ఉప్పాల మురళి, దేవి కుమార్, శెట్టి, నాగరాజు, వెంకటేశ్వర్లు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్ పై డిప్యూటీ మేయర్ రూప్ సంచలన వ్యాఖ్యలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు.దాడికి ప్రతి దాడి చేస్తే నువ్వు తట్టుకోలేవు ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ మేయర్ 'నీ అండదండలతో నీ అనుచరులు పెట్రేగిపోతున్నారు..నికార్సుగా వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసమే పని చేస్తున్నా. .ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడమే చేసిన తప్పా? పార్టీ కోసం పని చేసిన వ్యక్తులను టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నారు..ఇక ఎంత మాత్రం ఈ దాడులను సహించేది లేదు. పదిమంది చిల్లర వ్యక్తులకు డబ్బులు ఇచ్చి వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారు.. ఈ విషయాన్ని పార్టీ పెద్దలు దృష్టికి కూడా తీసుకువెళ్తామన్నారు. నాతో ఉన్న వైసిపి నేతలు కార్పొరేటర్లను నానా ఇబ్బందులు పెడుతున్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇంతవరకు ఓపిక పట్టి సహనం వహిస్తున్నా.. పార్టీ కోసం పని చేస్తే హత్యాయత్నం చేస్తారా? అని ప్రశ్నించారు. పార్టీ నేతలు కార్యకర్తలను కాపాడుకునేందుకు ఎంతకైనా సిద్ధంగా ఉన్నామని, కార్పొరేటర్ పై దాడి చేస్తే దాడి చేసిన వారికి ఐదు నిమిషాల్లో బెయిల్ ఇచ్చి పంపారు.ఆరోజు కఠిన చర్యలు తీసుకోనుంటే ఇంతవరకు పరిస్థితి వచ్చేది కాదు. దాడి చేయించింది ఎవరు ప్రతి ఒక్కరికి తెలుసు బాధితులు కూడా ఆయన గురించి చెబుతున్నాడు పనికిమాలిన నాయకులు చేస్తున్న హత్యాయత్నాల వల్ల వైసీపీ ప్రతిష్ట మంటగలుస్తోంది..బాధితుడుఎమ్మెల్యే పేరు చెబితే అతనే దీన్ని చేయించాడు. ఉచిత స్వభావం కలిగిన కొంతమంది నాయకులు వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. నా వెనక తిరిగే నాయ కులను కార్యక ర్తలపై హత్యాయ త్నం వరకు యత్నిం చారు. ఇప్పుడు కూడా నేను మాట్లాడకుండా ఉంటే చప్పట్లు కొట్టుకుని ఇంట్లో కూర్చునే పరిస్థితి వారి లెక్కన తయారవుతుందన్నారు. వైసీపీలో పని చేస్తూ తనతో తిరుగుతున్న వైసిపి నేతలు కార్యకర్త జోలికి వచ్చినా, నీ ఊహకు అందని విధంగా చేస్తామని హెచ్చరించారు. రాత్రి పగళ్లు కష్టపడి పోరాడి నిన్ను అందలం ఎక్కిస్తే కార్యకర్తల పైనే దాడులని, ఈ హత్యాయత్నం చేసిన వెనకుండి నడిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రూప్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. 'మా జోలికొస్తే మా తడాఖా ఏమిటో చూస్తారు..ఒకటిన్నర సంవత్సరం అక్కడే ఉన్నా ఒక బొమ్మను తయారు చేసినట్టు తయారు చేసి పెట్టానేను గాని నోరు విప్పితే వారు తట్టుకోలేరు.. ఎమ్మెల్యే పక్కన ఉన్న చెంచా గాళ్ళు కొంతమంది ఇటీవల రెచ్చి పోతున్నారు. మా జోలికి గాని మళ్లీ వస్తే చెంచా గాళ్ల సంగతేందో తేల్చి పారేస్తాం..వాళ్ళ అడ్రస్ కూడా కనిపించదు. అని రూప్ కుమార్ యాదవ్ హెచ్చరించారు.

వ్యవసాయ రంగానికి అగ్రతాంబూలం

- రైతుల ప్రయోజనాలే పరమావధిగా విప్లవాత్మక సంస్కరణలు
- రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో రైతు ముంగిటకే వ్యవసాయ సేవలు
- రైతు గ్రూపులకు విరివిగా యంత్ర సేవా పరికరాలు
- ఏ సీజన్లో జరిగిన నష్టానికి ఆ సీజన్లోనే ఇన్‌పుట్ సబ్సిడీ జమ
- నోటిఫై చేసిన పంటలకు ఉచిత పంటల బీమా
- రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు
- ఏపీ మీడియా అకాడమీ జూమ్ సమావేశంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అగ్ర తాంబూలం వేస్తూ, రైతుకు మేలు చేకూర్చడమే లక్ష్యంగా అమలు చేస్తున్న అనేక సంస్కరణలు భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఉదయం విజయవాడ నుంచి ఏపీ మీడియా అకాడమీ ఆధ్వర్యం లో జర్నలిజం డిప్లమా కోర్సులో భాగంగా రాష్ట్రం నలుమూలల నుండి పాత్రికే యులతో నిర్వహించిన జూమ్ సమావేశానికి నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరైన మంత్రి వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, రైతుకు అందిస్తున్న సేవలపై పాత్రికేయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ రంగం - ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలపై వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయం కలగలిసినదే వ్యవసా యమని, సుమారు 65 శాతం మంది గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, మరో 15 నుంచి 20 శాతం మంది పరోక్షంగా జీవిస్తున్నారని, ప్రధానంగా వ్యవసాయ, ఉద్యానవన, వాణిజ్య పంటలను పండిస్తున్నా రన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పుడు నుంచి రైతుల ప్రయోజనాలు పరమా వధిగా సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ప్రధానంగా రైతుకు విత్తనం నాటినప్పటి నుంచి పంట కోతకు వచ్చేవరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇలా అవసరమైన అన్ని సేవలను రైతు ముంగిటకే తీసుకొచ్చేలా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. మన రైతు భరోసా కేంద్రాలకు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభించిందని, ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఛాంపియన్ అవార్డును యునైటెడ్ నేషన్స్ అనుబంధంగా పనిచేస్తున్న ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ మన రైతు భరోసా కేంద్రాలకు ప్రకటించడం మనకు గర్వకారణ మన్నారు. ఈ క్రాప్ పద్ధతి ద్వారా స్పష్టమైన వ్యవసాయ విధానాన్ని తీసుకొచ్చామని, రైతు తన పొలంలో ఏ పంట వేశాడు? ఎంత మేర వేశాడు? అనే సమాచారాన్ని గ్రామీణ వ్యవసాయ సహాయకుల ద్వారా సేకరించి ఈకేవైసీ ద్వారా ధ్రువీకరించి రైతును ఏ విధంగా ఆదుకోవాలి అన్న స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతు మిత్ర గ్రూపు లను ఏర్పాటు చేసి అన్నదాతలకు విరివిగా ట్రాక్టర్లు, కల్టివేటర్లు అందిస్తున్నా మన్నారు. వారికి అవసరమైన పరికరాలను బుక్ చేసుకునేందుకు ఒక యాప్ కూడా అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఆర్‌బి కే ఛానల్ ను, మాస పత్రికను నిర్వహిస్తూ శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సలహాలు, సూచనలు, వినూత్న పద్ధతులు, చీడపీడల నివారణకు చర్యలు, ఆదర్శ రైతుల అభిప్రాయాలు మొదలైన సరికొత్త వ్యవసాయం పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

రైతుకు పెట్టుబడి సహాయంగా పిఎం కిసాన్ రైతు భరోసా నగదు రూ. 13,500 ప్రతి సంవత్సరం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 27 వేల కోట్లు రైతులకు అందించామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువు లు, పురుగు మందులు అందిస్తూ సమృద్ధిగా రెండు పంటలకు సాగునీరు విడుదల చేస్తూ, పంటకు గిట్టుబాటు ధర, గిట్టుబాటు ధర లేకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేయడం, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ బృందాల ఏర్పాటు చర్యలతో రైతుకు అన్నివిధాలా అండగా ఉండటమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. 147 గ్రామీణ నియోజకవర్గాల్లో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు, భూసార పరీక్షలకు చేనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 73 ల్యాబ్లు ప్రారంభించామని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లో మెరుగని ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నామని కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వపరంగా అన్ని ప్రయోజనాలు చేకూరుస్తున్నా మన్నారు. నోటిఫై చేసిన పంటలకు ఉచిత పంటల బీమా అమలు చేస్తున్నామని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం నుంచి మన రాష్ట్రం తప్పుకొని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, రైతు చెల్లించా ల్సిన ప్రీమియం వాటాలను రాష్ట్ర ప్రభుత్వమే భరించి మొత్తం ప్రీమియం నూరు శాతం చెల్లిస్తోందన్నారు. మన విధానాన్ని అన్ని రాష్ట్రాలకు అమలు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం మన విధానాన్ని అమలు చేసేందుకు మొగ్గుచూపి, మనల్ని మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లో చేరాలని కోరినట్లు మంత్రి చెప్పారు. ఏ సీజన్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే అదే సీజన్లో ఇన్‌పుట్ సబ్సిడీని రైతుకు నేరుగా అందజేసి, రైతు నష్టపోకుండా చర్యలు చేపట్టామన్నారు. వినూత్న విధానాలతో ధాన్యం ఉత్పత్తి 14 నుంచి 15 లక్షల టన్నుల వరకు అధికంగా పెరిగిందని, దేశంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో కూడా మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని, పామాయిల్, బొప్పాయి, నిమ్మ, మిరప, టమోటా, కొబ్బరి మొదలైన పంటల సాగులో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గతంలో 31వ స్థానంలో ఉండేదని, గత ఏడాది ప్రకటించిన ర్యాంకింగ్‌లో 13వ స్థానానికి చేరిందని, త్వరలో ప్రకటించే ర్యాంకింగ్లో మరింత ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. పంట మార్పిడి పద్ధతులను ప్రోత్సహిస్తున్నామని, తద్వారా తైవాన్ జామ, డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెర్రీ, మిరియాలు, జాజికాయ వంటి పంటల సాగులో సత్ఫలితాలు వస్తున్నా యన్నారు. బిందు సేద్యం ద్వారా రైతులకు సబ్సిడీపై పైపులు, స్ప్రింకర్లు అందించి తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటల పండించేందుకు సులభతర వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహి స్తూ, ఈ పంటల అమ్మకాల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుందని, వీటిని బయట మార్కెట్ కంటే 15 శాతం అధిక ధరకు టీటీడీ కొనుగోలు చేసి ప్రసాదాల్లో వినియోగి స్తుందన్నారు. రైతుకు తన భూమిలో ఏమేర పోషకాలు ఉన్నాయి. భూసారం ఎలా ఉంది, ఏ పంట లు వేస్తే అధిక దిగుబడి వస్తుంది అనే విషయాలపై అవగాహన కల్పిం చేందుకు ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్ కు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి రైతాంగానికి అన్ని విధాల అండగా నిలిచేందుకు వ్యవసాయ రంగంలో తమ ప్రభుత్వం తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులు సత్ఫలితాలను ఇస్తున్నాయని, వీటిపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించేందుకు పాత్రికేయులు తమ వంతు కృషి చేయాలని, రైతులు కూడా ప్రభుత్వం వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమాల్లో భాగస్వాములై అభివృద్ధి ఫలాలు అందిపుచ్చుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ జూమ్ సమావేశంలో విజయవాడ నుంచి ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, డైరెక్టర్ ఎల్వికే రెడ్డి, రాష్ట్రం నలుమూలల నుండి పాత్రికేయులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తరలింపు ట్రాక్టర్లు స్వాధీనం

ముగ్గురు వ్యక్తుల అదుపులోకి తీసుకున్న ఎస్ఐ

విశాలాంధ్ర- లింగసముద్రం: మండల పరిధిలోని అన్నె బోయినపల్లి గ్రామ సమీపం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకను తరలిస్తున్న మూడు టాక్టర్లను, ముగ్గురు వ్యక్తులను కందుకూరు స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్ఐ మౌలాలి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జి ఆంజనేయులు గొల్ల ఆలరాజు నాయన గారి వాసును, వారి ట్రాక్టర్లను తీసుకుని స్వాధీన పరుచుకొని లింగసముద్రం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మౌలాలి తెలిపారు.

వేసవి విడిది గా రామాయపట్నం

- సముద్ర తీరంలో సేద తీరుతున్న సందర్శకులు
- ముందస్తు చర్యలు చేపట్టిన మెరైన్ పోలీసులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని ఎక్కువ భాగం సముద్ర తీరం ఉంది. అందులో కరేడు, రామాయ పట్నం వద్దకు సందర్శకులు ఎప్పుడూ వస్తూ ఉంటారు. కరేడు లో గెస్ట్ హౌస్ ఉండటంతో అక్కడకు యాత్రికులు వచ్చి ఆనందంగా గడుపు తుంటారు. రామాయ పట్నం లో లైట్ హౌస్ రిసార్ట్స్ అందుబాటులో ఉండటం తో అసలే వేసవిలో భానుడు నిప్పులు చెరుగు తుండటం తో అటు కావలి, ఇటు కందుకూరు పరిసర ప్రాంతాల నుండి రోజూ యాత్రికులు అధిక సంఖ్యలో సముద్రం వద్దకు చేరి చల్లగా సేద తీరుతున్నారు. అందులో అక్కడ ఉన్న రిసార్ట్‌లో భోజనం సముద్రం వద్దున పచ్చటి చెట్లు కూర్చోవడానికి బల్లలు, తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో చిన్నా పెద్దా అందరూ చక్కగా సముద్రంలో కేరింతలు కొడుతూ ఆనందాను భూతులు పంచుకొంటూ న్నారు. సాయంకాలం సమయంలో దగ్గర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా వచ్చి ఆనందంగా గడుపుతున్నారు. అసలే వేసవి సెలవులు కావడంతో దూర ప్రాంతాల నుండి బంధువుల ఇళ్లకు వచ్చిన వారు, పాఠశాల విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో ఇక్కడకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా రామాయపట్నం జాతీయ రహదారికి 10 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటటం తో అందరూ ఇక్కడకు చేరుకొని ఉల్లాసంగా గడుపుతున్నారు. అయితే యాత్రిక ల సంఖ్య పెరగటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్కడే ఉన్న మెరైన్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యాత్రి కులకు తగు సుచనలు, సలహాలు అందిస్తూ లోతుల్లోకి పోకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు.

ప్రజా సమస్యలు వంద శాతం పరిష్కరించాలి

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రతరం
- సచివాలయాల తనిఖీలో తహశీల్దారు, ఎంపీడీవో ఆదేశం

విశాలాంధ్ర -లింగసముద్రం: లింగసముద్రం మండల కేంద్రంలోని ఒకటి రెండు సచివాల యాలను తహశీల్దార్ ఎంఈకె సుధాకర్ రావు, ఎంపీడీవో శేషుబాబు కలసి, లింగసముద్రం ఒకటి, రెండు సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఉద్యోగుల రిజిస్టరును, హాజరు, ప్రజల అధ్యయన సమస్యల పరిష్కారం తదితర, అంశాలు పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ గ్రామ స్వ రాజ్యమే లక్ష్యంగా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. దానికను గుణంగా సచివాలయాలకు పలు అధికారాలు అందజేసిందన్నారు. ఉద్యోగులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి నూరు శాతం సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించినా కలెక్టర్ ఆదేశాను సారం చర్యలు తీవ్రతరంగా ఉంటాయని తహశీల్దారు, ఎంపీడీవో హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్సీ మంతెనకు పరామర్శ

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: మాజీ శాసనమండలి సభ్యుడు మంతెన సత్యనారాయణ రాజు తండ్రి నారాయ ణ రాజు రెండు రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, జ్యోతి దంపతులు పరామ ర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి నియోజక వర్గం పొందువ్వలోని వారి నివాసంలో నారాయ ణ రాజు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం సత్యనారాయణ రాజును పరామర్శించి సానుభూతి తెలిపారు.

విద్యారంగ సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మండల స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. నెల్లూరు లోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా తీసుకొస్తున్న సంస్కరణలతో. పభుత్వ విద్యా సంస్థలు, కార్పొరేట్ పాఠశా లలకు దీటుగా తయారయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో హైలీ క్వాలిఫై టీచర్స్ విద్యార్థు లకు విద్యనందిస్తుండటంతో పాఠశాలల్లో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రవేశపెట్టి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను ప్రోత్సాహం అందించే కార్యక్రమాన్ని తీసుకురావడం సంతోషకర మన్నారు. మండల స్థాయిలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు కూడా ప్రోత్సాహకాలు అందిస్తే బాగుంటుందని ఆయన సూచిం చారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు టార్గెట్స్ నిర్దేశించి విద్యార్థులను ప్రైవేట్ విద్యా సంస్థల్లో చేరేలా ప్రోత్సహించడం సరికాదని ఇలాంటి వాటిని నివారించాలని కోరారు. ముఖ్యంగా జిల్లా, మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాల్లో కొంత మంది ఉపాధ్యాయులు అనవసర విషయాల్లో జోక్యం చేసుకుంటూ పైరవీలకు పాల్పడు తున్నారని వాటిని నివారించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు అదాని కృష్ణపట్నం పోర్టు కృషి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పర్యావరణ పరిరక్షణ కోసం అదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందని జిల్లా పర్యావరణ శాఖ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు శనివారం ఉదయం కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులచే కృష్ణపట్నం సము ద్ర తీరంలో వ్యర్థాలను తొలగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యావరణ శాఖ, అటవీ శాఖ, ఆదాని కృష్ణపట్నం పోర్టు సహకారంతో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని 500 మందితో నిర్వహించి నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ సాగర్ -సురక్ష సాగర్ ,నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు అదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు ప్రతి ఒక్కరూ పర్యావరణ కాపాడుతామని పిలుపు నిచ్చారు. పోర్టు ఉద్యోగులు ఉత్సాహంగా సముద్రతీరంలోని వ్యర్థాలను ముఖ్యంగా మహిళ ఉద్యోగులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ అధికారి జేవిఆర్ ప్రసాద్, సుధ, పోర్ట్ డ్రై కార్గో హెడ్ మనిష్ దావే, పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, అడ్మిన్ ఏజీఎం గంగా సతీష్, పోర్ట్ ఎన్విరాన్మెంట్ ఏజీఎం విజయ్ ఫైనాన్స్ హెడ్ గుడివాడ శ్రీకాంత్, హెచ్ ఆర్ డీజీఎం సిహెచ్ శ్రీనివాస్ ఈ హెచ్ ఎస్ ఏజీఎం వేణుగోపాల్ రెడ్డి, మనోహర్ బాబు, రామానంద్ యాదవ్ ,అపర్ణ ,కనక లక్ష్మి, పద్మావతి ,పుచ్చలపల్లి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్. వివిధ విభాగాల హెచ్వోడీలు ఉద్యోగులు పాల్గొన్నారు.

దాసరి రాజేంద్ర ప్రసాద్ 43సారి రక్తదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి రాజేంద్ర ప్రసాద్ సంవత్సరానికి 4 సార్లు రక్త దానం చేయాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా 43 వ సారి రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ప్రతి సంవత్సరం 16000 కు పైగా రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తు న్నారు. సహజంగా ఎండా కాలంలో రక్త కొరత ఎక్కువగా వుండడం వలన ప్రతి ఒక్కరు తమ మిత్రులను, బంధువులను రక్తదానం మీద అవగాహన కలిగించి వారిని రక్తదాతలుగా చేసి సమాజానికి మంచి జరిగే కార్య క్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. మస్తానయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు యడవల్లి సురేష్ బయ్యా ప్రసాద్, డా.జయసింహ, రిటైర్డ్ డి.ఎమ్.హెచ్.ఓ., రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని దాసరి రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు.

మాలకొండ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కోటపాటి

విశాలాంధ్ర -వలేటివారిపా లెం: ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ను ప్రము ఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు , ఆయన అనుచరులుగుర్రం వెంకటేశ్వ ర్లు, కోటపాటి నరసింహా రావు, మహంకాళి వెంకటే శ్వ ర్లు శనివారం స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ స్వామికి ప్రత్యేక పూజలు చేయడం స్వామివారిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు ఆయన తెలి పారు.

జగనన్న గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర- ఉదయగిరి: జగనన్న గృహాల లబ్దిదా రులు వెంటనే నిర్మాణం చేపట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని శకునాల పల్లి జగనన్న గృహ కాలనీని లో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ జగనన్న గృహ లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలు మొదలు పెట్టని వారు మొదలు పెట్టాలని సూచించారు. దశల వారీగా బిల్లుల డబ్బులు వస్తాయన్నారు. జియో ట్యాగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ వారిని సూచించారు. అనంతరం ఎంపీడీవో స్థానిక సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది 100 శాతం బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా నమోదు చేసు కోవాలన్నారు. మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం జరగాలని సూచించారు. గ్రామ వాలంటీర్లు బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకొని ప్రభుత్వ సర్వేలను వేగవంతంగా 100 శాతం పూర్తి చేయాలన్నారు. పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన ఈఓపిఆర్డి

విశాలాంధ్ర - నెల్లూరు: నెల్లూరు లో జిల్లా పంచాయతి అధికారి ఎం సుస్మితారెడ్డి ని శనివారం కలిగిరి మండల ఈఓపిఆర్డి, ఏపీఎన్జీవో వింజమూరు తాలూకా (వింజమూరు, కలిగిరి, కొండాపురం) అధ్యక్షులు వెలుగోటి మధు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారి దృష్టికి ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు విన్నవిం చారు. ఉద్యోగు ల సమస్యలు, సర్వీస్ సంబంధిత అంశాలు సకాలం లో పరిష్కరి స్తామని , డీపీవో హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీఎన్జీవో వింజమూరు తాలూకా సభ్యులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ రెడ్డికి ఘన సత్కారం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కి ఘన సత్కారం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో ఘన విజ యం సాధించిన ఎమ్మె ల్సీ చంద్రశేఖర్ రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాని శనివారం ఘన సత్కారం చేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశం సందర్భంగా ఈ మేరకు మంత్రి కాకాని, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ హరి నారాయణన్ తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు.

ఫెయిల్ విద్యార్థులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా పాఠశాలలోనే శిక్షణ ఇస్తున్నట్టు మండల విద్యా శాఖ అధికారి మధుసూదన్ శనివారం తెలిపారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ మండ లం లోని ముత్తుకూరు, కృష్ణపట్నం, ఈపూరు వెంకన్నపాలెం, బ్రహ్మదేవం , ముసునూరు వారిపాలెం, దమ్మాయిపాలెం పాఠశాలల్లో పదవ తరగతి చదువుతూ ఏప్రిల్ లో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని, ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఆయా పాఠశాలల్లోని ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల్లోని 75 మంది విద్యార్థులకు ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ఈ తరగతి నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూన్‌లో జరిగే పద వ తరగతి పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు.

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: సచివాలయ సిబ్బంది ప్రజ లకు అందుబాటులో ఉండి సేవ చేయాలని ఎంపీడీ ఓ రఫిక్ అహ్మద్ అన్నారు. శనివా రం మండలం లోని కలవల్ల గ్రామ సచివాల యం ను సందర్శించి సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వలం టీర్లు సకాలంలో హాజరై బయోమెట్రిక్ హాజరు వేయాలని ,రిజిస్టర్స్ మొత్తం సక్రమంగా నిర్వహించాలని ,రోజూ యూనిఫామ్ ధరించాలని ప్రజల కు అందుబాటులో ఉండి సేవలను పూర్తిగా అందించాలని అన్నా రు. ఏ ఒక్కరూ ఇందుకు భిన్నముగా ప్రవర్తించిన క్రమశిక్షణ చర్యలు తీసు కుం టామని తెలిపారు. ఈ సమావేశం పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నిరుపయోగ వస్తువులు రీ సైక్లింగ్‌కు అందించండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: గృహాలలో వాడకంలో లేని నిరుపయోగ ప్లాస్టిక్, పాత పుస్తకా లు, దుస్తులు, చెప్పులు వంటి వస్తువులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల్లో అందజేస్తే, రీ సైక్లింగ్ ప్రక్రియ ద్వారా ప్రకృతికి అనుగుణంగా వాటిని పునరుత్పాదన చేయగలమని కమిషనర్ వికాస్ మర్మత్ వెల్లడించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 46 వ డివిజను గాంధీ బొమ్మ కూడలిలోని స్వతంత్ర పార్క్ ప్రాంగణంలో ఆర్.ఆర్.ఆర్ (రెడ్యూస్ - రీ యూజ్ - రీ సైకిల్) కేంద్రాన్ని కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా చెత్త ఉత్పత్తిని తగ్గించేందుకు 3ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్.ఆర్.ఆర్ కేంద్రాల ద్వారా ప్రధానంగా "రెడ్యూస్ - చెత్త ఉత్పత్తి అవసరాలను వీలయినంత తగ్గించడం. రీ యూజ్ - చెత్త ఉత్పత్తికి కారణమయ్యే వస్తువులను వాటి కాలపరిమితి పూర్తయ్యే వరకు పదే పదే వినియోగిం చడం, రీ సైకిల్ - పూర్తి కాలపరిమితి దాటేంత వరకు వాడిన వస్తువులను పునరు త్పాదన చేయడం' వంటి చర్యలను నిర్వహిస్తామని కమిషనర్ వెల్లడించారు. పునరు త్పాదన చేయగల వస్తువులను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఆర్.ఆర్.ఆర్ కేంద్రాలకు అందిం చాలని, సేకరించిన వస్తువులలో ఉపయోగించదగిన వాటిని అవసర మైన ప్రజలకు ఉచితంగా అందిస్తామని కమిషనర్ తెలిపారు. రీ సైక్లింగ్ చేయగలిగిన అన్ని వస్తువు లనూ పునరుత్పాదక కేంద్రాలను పంపించి నగరంలో వ్యర్థాలను తగ్గించేం దుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేలూరు మహేష్, నేతాజీ సుబ్బారెడ్డి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అదనపు కమిషనర్ శర్మద, ఎస్.ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ సురేష్, ఏ.ఈ మాధవి, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి

విశాలాంధ్ర-అనుమ సముద్రంపేట: ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యాలయాల చుట్టూ అర్జీదారులను తిప్పు కోవద్దని ఎంపీడీవో ఏం భాస్కర్ సూచించారు. ఏఎస్‌పేట మండలంలోని అనుమ సముద్రం, ఏఎస్పేట ఒకటి, రెండు, పెద్ద అబ్బీపురం సచివాలయాల పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి సూచనల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం సమీక్ష సమావేశాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏం భాస్కర్ గతంలో వచ్చిన అర్జీలు వాటికి పరిష్కారం ఎన్ని జరిగాయి జరగనివాటికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దబ్బీపురం గ్రామంలో తహశీల్దార్ సుభద్రమ్మ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను వాటికి పరిష్కా రాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

అమ్మవారికి 79 గ్రాములు బంగారు హారం సమర్పణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సంగం మండలం, వంగల్లు వాస్తవ్యులు లేబూరు అఖిల్ రెడ్డి సుష్మిత దంపతులు శ్రీ కామాక్షితాయి అమ్మ వారికి సుమారు 79 గ్రాములు విలువైన బంగారు లక్ష్మీ కాసుల హారం భక్తితో సమర్పించారు. ఈ సంద ర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థాన కార్య నిర్వహణాధికారి డబ్బు గుంట వెంకటేశ్వర్లు దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దాతలను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే భారీ జరిమానా: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించాలని, హోటళ్లు, వ్యాపార వాణిజ్య కార్యాలయాల నిర్వాహకులు బహిరంగంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. స్థానిక 26 వ డివిజను జ్యోతి నగర్, చంద్ర మౌళి నగర్, 29 వ డివిజను అయ్యప్ప గుడి ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్లను కమిషనర్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు. 26/2 శానిటేషన్ సెక్రటరీ విధుల్లో అలసత్వం వహించినందుకు షో కాజ్ జారీ చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అయ్యప్ప గుడి కూడలి సమీపంలోని హోటళ్లు, షాపుల నిర్వాహకులు పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి నోటీసులు జారీ చెయ్యాలని కమిషనర్ ఆదేశించారు. హోటళ్ల నిర్వాహకులు పద్ధతి మార్చుకోకపోతే వ్యర్థాలను తిరిగి హోటల్లో వేయిస్తామని, లైసెన్సు రద్దు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనుల ను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, విధినిర్వ హణలో ప్రతిఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహ రించాలని అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, సచివాలయం శానిటేషన్ కార్య దర్శులు పాల్గొన్నారు.

కోటి 20 లక్షల ఇళ్లకు టీడీపీ నాయకుల సర్వే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజల సమస్యలు వారు పడుతున్న కష్టాలు గణాంకాలతో సహా మా వద్ద ఉన్నాయని, టిడిపి ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరిస్తామని ఆంధ్ర రాష్ట్రంలో రోడ్లు సహజంగా పాడవలేదని, ఇసుక, గ్రావెల్, మాఫియా, అరాచకాలవల్ల దుర్భరంగా మారాయని, ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి, కోతలు విధిస్తూ, కోతలు లేని కరెంట్ అని రాయటం దుర్మార్గం అని టిడిపి నాయకులకు పేరు వస్తుందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం పూర్తి చేయకుండా ఆపేశారని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్. అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాల యంలో నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఇదేం కర్మ ఫామ్స్ ను మీడియా ముందు ప్రదర్శించి వాటిని మంగళగిరి టిడిపి కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రారంభమైందని, వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలు, వారికున్న సమస్యలు తెలుసు కోవటమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలకు సంక్షేమాలు అందా యా? లేదా, ప్రజలకు ఇచ్చిన హామీలు తీర్చిందా లేదా? అని ఇంటి ఇంటికి తిరిగి సర్వే చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయ కు లు కార్య కర్తలు కోటి 20 లక్షల ఇల్లులు తిరిగి వారి సమస్యల్ని తెలుసుకుని అభిప్రా యాలను సేకరించారన్నారు. ప్రజా అభిప్రా యాలు తెలుసుకున్నాక, వారి అభిప్రాయాలనుసేకరించాక, ఆశ్చర్యా నికి గురయ్యామని, నిత్యావసర ధరల పెంపు వల్ల 74.85 శాతం, మద్యపానం వల్ల 72.18 శాతం, నిరుద్యోగ సమస్యతో 71.4 శాతం, రోడ్ ల వ్యవస్థ పై 69.1 శాతం, కుంటుపడిన అభివృద్ధి పై 68.42 శాతం, విద్యుత్ సమస్యపై 67.82 శాతం, మహిళలకు రక్షణ కరువు పై 63.51 శాతం, రైతుల ఆత్మహత్యల పై 61 శాతం, నిధుల దుర్వినియోగం పై 60 శాతం మంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేసి గుండెలు బాదుకుంటు న్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అనుభవం యువశక్తి నారా లోకేష్ ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి స్వర్ణ యుగం రాబోతోందని, నేడు ప్రజలు పడుతున్న బాధలకు పరిష్కారాలు చూపి వాటిని అధిగమి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, మమిదాల మధు, రాజా నాయుడు, పెంచల నాయుడు, మేకల నరేంద్ర రెడ్డి, జలదంకి సుధాకర్, సురేంద్రబాబు, మైనుద్దీన్, కమ్మ పెంచలనాయుడు పాల్గొన్నారు.